




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

సోమవారం 02 మార్చి 2026


### ఫామ్ హౌస్‌లకు పూర్తి

# అనుమతుల ఉన్నాయా?

## వ్యవసాయ భూముల్లో విలాసవంతమైన భవంతులు స్పష్టత ఎక్కడ?



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మండల పరిధిలోని మన్‌సన్‌పల్లి, మునిదేవునిపల్లి, కోనాపూర్, మల్కాపూర్, అనంతసాగర్ గ్రామాల రెవెన్యూ శివారుల్లో పెద్దఎత్తున వ్యవసాయ భూములు కొనుగోలు చేసి వాటిలో విలాసవంతమైన ఫామ్ హౌస్‌లు నిర్మిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 10 గుంటల నుండి రెండు ఎకరాల వరకు విస్తరించిన భూముల్లో భారీ భవనాలు నిర్మించుకొని వాటిని వ్యవసాయ క్షేత్రాలుగా చూపిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

**గ్రామపంచాయతీ అనుమతులపై సందేహాలు**

ఈ నిర్మాణాలకు సంబంధించి గ్రామపంచాయతీల అనుమతులు తీసుకున్నారా? ల్యాండ్ కన్వర్షన్ (వ్యవసాయ భూమిని నాన్-అగ్రికల్చర్‌గా మార్చడం) పూర్తిచేసిన తర్వాతే భవనాలు నిర్మించారా? అనే

మిగతా 2 లో..



5 లో..

## మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

### ముగిసిన మెకానికల్ బాజా సే ఫైనల్

# రేసింగ్ బగ్గీల పోటీలు"

**నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్......**

న ర్సాపూర్ లోని బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగు రోజులుగా జరిగిన "ఈ బాజా సే ఇండియా 2026బగ్గీల పోటీలు" ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యా అతిధిగా మెదక్ జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ శ్రీ సి.ఎస్. మహేందర్ గారు హాజరైనారు మాట్లాడుతూ బాజా సే ఇండియా పోటీలలో పాల్గొంటున్న టీమ్స్ కి అభినందనలు తెలియచేశారు. విద్యార్థులు సంతోషముగా క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని చెప్పారు. అనంతరం పోటీలను పచ్చ జెండా ఊపి ప్రారంభించారుఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శ్రీ ఆదిత్య విస్సం గారు జాయింట్ సెక్రటరీ శ్రీ సాయి సుమంత్ గారు పాల్గొని మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఇటువంటి పోటీలు నిర్వహిండం ప్రథమమని అటువంటి పోటీలు 2024, 2025, 2026 వరుసగా మూడు సార్లు నిర్వహించబడిన ఘనత తమ ఇంజనీరింగ్ కాలేజీకి చెందుతుందని చెప్పారు. పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు అల్ ది బెస్ట్ చెప్పటం జరిగింది.బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ




మిగతా 2 లో..

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

### - మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అన్ని నెరవేరుస్తున్నామని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు బీహెచ్ఈఎల్ ఎంఐజి సొసైటీ నుండి తెల్లాపూర్

మిగతా 9 లో..

## మహిళల సమగ్ర అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యోద్దేశమని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం సదాశివపేట మండలం చందాపూర్ గ్రామం లో ఆమె పర్యటించారు. గ్రామం లో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్, మహిళా సమాఖ్య భవనానికి, స్కూల్ కాంపౌండ్

మిగతా 2 లో..

## ప్రభుత్వ భూమిలో చెట్ల నరికివేత



3 లో..

సూర్య
www.suryaa.com
సోమవారం 02 మార్చి 2026

## ముగిసిన మెకానికల్ బాజా సే ఫైనల్

# రేసింగ్ బగ్గీల పోటీలు"




(మొదటి పేజీ తరువాయి..)

ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే ప్రధానఉపన్యాసంలో మాట్లాడుతూ తమ కళాశాలలో జాతీయ స్థాయి పోటీలు బాజా పోటీలు నిర్వహించటం యిది మొడొవసారి అని మా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చెర్మన్ శ్రీ కె వి విష్ణురాజు గారి దూరదృష్టి కోర్ ఇంజనీరింగ్ యొక్క ప్రాధాన్యతను తెలిపేందుకు ఉద్యోగ అవకాశాలు విద్యార్థులకు పుష్కలంగా వచ్చేందుకు నిరంతరం పరితపిస్తారని వారి ఆలోచన రూపమే నేటి ఈ భారీ ఖర్చుతో కూడిన పోటీలు నిర్వహిస్తున్నారా ఈ కార్యక్రమానికి అతిథిగా శ్రీ మహేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్, ఒలెక్ట్రా , పా.డాక్టర్ జి నాగరాజన్, ప్రెసిడెంట్ సే ఇండియా, శ్రీ షుహే కోయెన్, బి 2 బి అమ్మకాలు మరియు మార్కెటింగ్ సలహాదారుడు హెచ్ఐపిపి, మరియు విశిష్ట అతిథిగా శ్రీ శ్రవణ్ కుమార్, టెరిటరీ మేనేజర్ రిటైల్, భారత్ పెట్రోలియం పాల్గొని వారు మాట్లాడుతూ అన్ని టీమ్స్ లకు అభినందనలు చెప్పారు కార్యక్రమాన్నినిర్వహించామని ముఖ్యంగా బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి చాలా అద్భుతమైన సహాయం తోడ్పాటు అందించిందని శ్రీ బాలరాజ్ సుబ్రమణియన్, బాజా సే ఇండియా చైర్మన్ ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారుఎం బాజా సే ఇండియా కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, ప్రొఫెసర్ అఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా 11 రాష్ట్రాల నుండి 1500 వందల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలియపరిచారు. మొత్తం 51 బగ్గీలు రెజిస్ట్రర్ చేసుకోగా చివరి పోటీ సమయానికి 32 బగ్గీలు మాత్రమే అర్హత సాధించాయని తెలిజేశారు. మహారాష్ట్ర నుండి 13 టీమ్స్, తమిళనాడు నుండి 9 టీమ్స్, ఆంధ్రప్రదేశ్ నుండి 4 టీమ్స్, కర్ణాటక నుండి 4 టీమ్స్, కేరళ నుండి 4 టీమ్స్, తెలంగాణ నుండి 4 టీమ్స్, ఝార్ఖండ్ నుండి 2 టీమ్స్, మధ్యప్రదేశ్ నుండి 2 టీమ్స్, ఢిల్లీ, హరియాణా, పంజాబ్ నుండి ఒక్కొక్క టీమ్స్ పాల్గొన్నారు ఉత్కంఠ పోటీలలో విజేతలు:



01. మొదటి బహుమతి : డాక్టర్ విశ్వనాథ్ కరద్ వరల్డ్ పీస్ యూనివర్సిటీ, పూణె, బహుమతి నగదు రూ. 150000/-02. రెండవ బహుమతి: కే ల్ ఇ సాంకేతిక విశ్వవిద్యాలయం, కర్ణాటక, బహుమతి నగదు రూ. 100000/-03. మూడవ బహుమతి: డివై పాటిల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కొల్హాపూర్, , బహుమతి నగదు రూ. 75000/-04.
వాహన స్థిరత్వానికి రెండవ బహుమతి ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలోని శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్‌కు దక్కింది. బహుమతి నగదు రూ. 20,000/05.
వాహన తయారీ ఎక్సలెన్స్ అవార్డు మొదటి బహుమతి ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలోని శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్‌కు దక్కింది. బహుమతి నగదు రూ. 40,000/06. వెహికల్ కంప్యూటర్ ఎయిడెడ్ ఇంజనీరింగ్ అవార్డు మొదటి బహుమతి ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలోని శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్‌కు దక్కింది. బహుమతి నగదు రూ. 30,00007. బి వి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి డాక్టర్ ముత్తు లాగు బాజా సే ఇండియా 2026 ద్రోణాచార్య అవార్డు గ్రహీత గా ఎంపికయ్యారుశ్రీ మనోనీత్ సింగ్ , అడ్వైసర్ అఫ్ విష్ణు మోటార్ స్పోర్ట్స్, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ డ్ స్టాటిక్ అండ్ డైనమిక్ ఈవెంట్ కోఆర్డినేటర్స్ డాక్టర్ కె రాయుడు, డాక్టర్ జప్త్ర.మధుబాబు, డాక్టర్ డి వి రాజు మెకానికల్ ప్రొఫెసర్ అఫ్ ది ఈవెంట్ ఆర్గనైజర్, డాక్టర్ వరుణ్ హెడ్ మెకానికల్ పాల్గొన్నారుఈ కార్యక్రమాల్లో బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, శ్రీ బాలాజ్ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యంబాజా సే ఇండియా సాగేందుకు బివి రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం మరియు మేనేజర్, శ్రీ బి బాపిరాజు గారు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఫామ్ హౌస్‌లకు పూర్తి

# అనుమతుల ఉన్నాయా?



(మొదటి పేజీ తరువాయి..)

విషయాల్లో స్పష్టత లేకపోవడం గమనార్హం. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు ఎవరిని అడిగినా సరైన సమాధానం లభించడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. అసైన్మెంట్ భూముల్లోనూ నిర్మాణాల ఆరోపణలు మన్‌సన్‌పల్లి శివారులో అసైన్డ్ భూముల్లో సైతం ఫామ్ హౌస్‌లు నిర్మించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మునిదేవునిపల్లి శివారులో ఓ రిసార్ట్‌కు వెళ్లే ప్రధాన రహదారి ప్రభుత్వ అసైన్డ్ భూమి 92 సర్వే నంబర్‌లోనుండే వెళ్లిందని స్థానికులు చెబుతున్నారు. దీనిపై కూడా అధికారుల స్పందన కనిపించడంలేదని విమర్శలు వస్తున్నాయి.

**పలుకుబడి ఉన్నవారికి ప్రత్యేక సడలింపులా?**

పెద్ద వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు, పలుకుబడి ఉన్న నేతల ప్రమేయం ఉండటంతోనే అధికారులు ఈ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. "పేదవాడు ఇల్లు కట్టుకుంటే నిబంధనలు చూపిస్తారుడ ఉన్నవాడు విలాసవంతమైన భవనం కట్టుకుంటే అడిగే నాథుడే లేడా?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**పన్నులు ఆదాయం పై స్పష్టత అవసరం**

ఫామ్ హౌస్‌లకు గ్రామపంచాయతీకి ఎంతవరకు అనుమతులు ఇచ్చారు? ఎంత విస్తీర్ణంలో నిర్మాణాలు జరిగాయి? ఎలాంటి పన్నులు చెల్లిస్తున్నారు? అనే అంశాల్లో ఎలాంటి పారదర్శకత కనిపించడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ఉన్నతాధికారుల జోక్యం కోరుతున్న ప్రజలు**

ఈ నిర్మాణాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, అనుమతులు ఉన్నాయా లేవా అన్నది పరిశీలించాలని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి, గ్రామపంచాయతీలకు రావాల్సిన ఆదాయం కచ్చితంగా వసూలు చేయాలని కోరుతున్నారు.

## మహిళల సమగ్ర అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



(మొదటి పేజీ తరువాయి..)

నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా గ్రామం లో ఇటీవలే నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మహిళలకుఉచిత బస్సు అవకాశం కల్పించింది అన్నారు. మహిళలకు పావులా వడ్డీ రుణాలు, మహిళా సంఘాల కు పక్కా భవనాలు, పెట్రోల్ బంక్ లను సైతం ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్తులో మహిళా సంఘాలకు బస్సులు కేటాయించి మహిళల తో నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఇలా ప్రతీ విషయంలో మహిళల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, గ్రామ సర్పంచ్ పట్లోల్ల మల్లేష్ , ఉప సర్పంచ్ , వార్డు మెంబర్లు , మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామయంపేట మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో లస్కరి వెంకటేష్ అనారోగ్య కారణంగా అకాల మరణం చందనం జరిగింది. మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు గారి సూచనల మేరకు రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజ్ ఆ కుటుంబాన్ని కి 5000/ రూపాయలుఆర్థిక సాయం అందించి 50 కిలోల బియ్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజ్ గారితో పాటు గాయంతి కుమార్ ,పల్లె రాజు , బత్తుల రవి మరియు యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటి పగ్గాలు మళ్లీ సోమేశ్వర్ కే...

## నమ్మకానికి నిదర్శనం... సోమేశ్వరరావు మరోసారి అధ్యక్షులు...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని పటేల్ గూడా లోని బి ఎస్ ఆర్ కాలనీ సొసైటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. టోటల్ ఓట్లు 420 ఉండగా, అందులో 350 ఓట్లు పోలయ్యాయి, ఫస్ట్ ప్యానెల్ అభ్యర్థి సోమేశ్వరరావు కు 220 ఓట్లు వేశారు. రెండో ప్యానల్ అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి కి 130 ఓట్లు వేయగా, 90 ఓట్ల మెజార్టీతో సొసైటీ ఎన్నికల్లో సోమేశ్వరరావు డబుల్ విక్టరీ కొట్టారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ... కాలనీ సభ్యుల మద్దతుతో మరోసారి గెలుపు సాధించినందుకు సంతోషంగా ఉంది. అని అన్నారు. అందరి సహకారంతో సొసైటీ అభివృద్ధి సాధిస్తానని ఆయన తెలిపారు. ప్రతి సంక్షేమ పథకాలను మరింత విస్తరించేందుకు కట్టుబడి ఉంటారని ఆయన తెలిపారు. సొసైటీ ఆర్థిక స్థితి బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు. సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటారని కృతజ్ఞతలు తెలిపారు. బిఎస్సార్ కాలనీ కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలిపారు.

# మోడల్ స్కూల్లో ప్రవేశ దరఖాస్తు గడువు పెంపు

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలోని మోడల్ స్కూల్ లో 202627 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రవేశాల దరఖాస్తు గడువును ఈ నెల 10 వరకు పొడిగించినట్టు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి అడ్మిషన్లతో పాటు ఏడు నుంచి పదో తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తు గడువు శనివారంతో ముగిసింది. దీంతో పేరెంట్స్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల10 వరకు గడువు పెంచిందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్19న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఓసీ అభ్యర్థులకు రూ.200, ఇక బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్సీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125 పరీక్ష ఫీజుగా ఉందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ధర్మం వైపు నడవండి  సిద్దేశ్వరానందగిరి పిలుపు

## మహబత్‌పూర్‌కు చేరిన రథయాత్ర - భక్తులకు అడుగడుగున నీరాజనాలు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

ప్రతి మనిషి జీవితం సార్థకమవ్వాలంటే ధర్మం వైపు అడుగులు వేయాలని బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానంద గిరి మహారాజ్ పిలుపునిచ్చారు. శ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమరతిథి సందర్భంగా నిర్వహిస్తున్న 37వ పాదయాత్రపల్లకి సేవ ఆదివారం లింగంపల్లి నుంచి ఉదయం బయలుదేరి ఉసిరికేపల్లి, రాయపల్లి, సిరూర్ గ్రామాల మీదుగా రాత్రికి మహాబత్‌పూర్‌కు చేరుకుంది. గ్రామస్తులు పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ధర్మసభలో స్వామీజీ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో నడిచినప్పుడే అది మనల్ని కాపాడుతుందని, అందుకే శాస్త్రాల్లో ధర్మో రక్షతి రక్షితః అని పేర్కొన్నారని తెలిపారు. వ్యక్తిగత స్వార్థాలను విడిచిపెట్టి సమాజ హితం కోసం జీవించినప్పుడే జీవితం పరమార్థం పొందుతుందని అన్నారు. సనాతన సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత ధర్మం, నీతి, నిబద్ధతలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు పాటిల్, రాజేందర్ రావు , ఎం దొండి రావు, దత్తాత్రేయ రెడ్డి, శైలేందర్ రావు, ఉదయ శంకర్ రావు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# పట్కర్ సమాజ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్  కౌన్సిలర్ లకు సన్మానం

## ముఖ్య అతిథిగా హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ లతో పాటు పలువురు కౌన్సిలర్ లను పట్కర్ సమాజ్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపం లోని ఎస్ఎస్ కే భవన్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్ లతో పాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లు తోపాజీ వీణా హరీష్, శ్రీకాంత్ గౌడ్, సంగీతా మహేష్ ల ను పట్కర్ సమాజ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, పట్కర్ సమాజ్ అధ్యక్షుడు కోనేరీ చందర్, మాజీ ప్రధాన కార్యదర్శి చవాన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మ రెడ్డి గూడెం గ్రామాన్ని సందర్శించిన ఇన్కమ్ ట్యాక్స్ జాయింట్ కమీషనర్ సుధాకర్ నాయక్

**పుల్కల్ మేజర్ న్యూస్;**



చౌటకూర్ మండల పరిధిలోని బొమ్మరెడ్డిగూడెం గ్రామానికి ఆదివారం నాడు ఇన్కమ్ ట్యాక్స్ జాయింట్ కమీషనర్ డాక్టర్ సుధాకర్ నాయక్ సందర్శించి గ్రామంలో సమస్యలను తెలుసుకుంటూ వారి ఆధ్వర్యంలో గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి టిఫిన్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ ఐక్యమత్యంతో ఉండి కలిసి మెలిసి ప్రతి ఆదివారం శ్రమదానం నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, వార్డు సభ్యులు గోపాల్, శంకర్ నాయక్, రవీందర్ నాయక్, బ్రహ్మానంద రెడ్డి, గోపాల్ రెడ్డి, గణపతి నాయక్, కిట్టు, సర్వన్, నందులాల్, సురేష్,శ్రీనివాస్, ఆంజనేయులు, నర్సింహా, రాజు, నరేందర్, ఆనంద్, సంతోష్, విజయ్, సంగ్య, లోకేష్, బాల, సుభాష్, అవినాష్, విగ్య, హీరసింగ్, లు పాల్గొన్నారు.



# చత్రపతి శివాజీ మహారాజ్  విగ్రహం అవిష్కరణ

**కోహిర్ మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని గురుజువాడ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఆదివారం భారీ ఎత్తున అవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ శ్రీ అవదూత గిరి మహారాజు,డాక్టర్.శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పాతాశ్రీ స్వామిలు పాల్గొని పూజ కార్యక్రమం నిర్వహించి గురుజువాడ గ్రామస్తుల ఆధ్వర్యంలో విగ్రహం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, విర శైవ లింగాయత్ సమాజ్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, పార్టీల నాయకులు, కార్యకర్తలు, గురుజువాడ గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అన్నదానం కార్యక్రమం, కార్యక్రమంలో పాల్గొన్న వారికి శాలువ పులమాతో ఘనంగా సన్మానించారు.

# మామిడి పల్లి గ్రామంలో ఊరడమ్మా తల్లికి బోనాలు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



ఊరడమ్మా తల్లికి బోనాలు రాయికోడ్ మండలంలో ని మామిడిపల్లి గ్రామంలో ఊరడమ్మా తల్లికి మూడవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించి బోనాలు తీశారు. ఈయొక్క కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్, ఎస్సై చైతన్య కిరణ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 150 మంది తో కూచిపూడి నృత్య ప్రదర్శన వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు

## అద్భుతమైన కళా ప్రదర్శనకు వేదికైన సంగారెడ్డి






**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఆదివారం సంగారెడ్డి తార డిగ్రీ కళాశాల ఆవరణలో నక్షత్ర స్ఫూర్తి డాన్స్ అకాడమీ, వాసవి మా ఇల్లు సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏకకాలంలో 150 మంది విద్యార్థుల తో సామూహిక కూచిపూడి నృత్యం, సరస్వతి స్తుతి నిర్వహించారు. ఈ నృత్యం తో వారు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డు కు అర్హత సాధించారు. ఈ అద్భుతమైన విజయం పట్ల ముఖ్య అతిథిగా హాజరైన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 150 మంది కళాకారులు అద్భుతమైన నృత్యం చేశారని వారిని అభినందించారు. వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ ఈ అద్భుత ఘట్టంలో మేము ఒక భాగం కావడం సంతోషదాయకం అని అన్నారు. ఈ ప్రదర్శన విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతుందని భారతీయ కళావైభవం వర్ధిల్లాలని ఆయన అన్నారు. టీచర్ యజ్ఞశ్రీ మాట్లాడుతూ తమ విద్యార్థుల విజయం అమోఘమని, భవిష్యత్తులో మరెన్నో ఇలాంటి ప్రదర్శనలు నిర్వహిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డికి, పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్,సీఐ రాము నాయుడు,రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు కూన వేణుగోపాలకృష్ణ, వాసవి విద్యా సాగర్, ప్రకాష్,వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా జయశ్రీ డయాబెటిక్,చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డిలో ఆదివారం జయశ్రీ డయాబెటిక్,చిల్డ్రన్స్ హాస్పిటల్ ఘనంగా ప్రారంభించారు. సంగారెడ్డి పరిసర ప్రాంత ప్రజలకు సేవే లక్ష్యంగా ఈ హాస్పిటల్ ఏర్పడిందని డాక్టర్ మాధురి రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. చిన్నపిల్లల్లో వచ్చే ఆరోగ్య సమస్యలు, పుట్టిన ప్రతి బిడ్డ సంరక్షణ, వ్యాధుల నివారణ, డయాబెటిక్ రోగులకు వ్యాధి తగ్గుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పూర్తి అవగాహనతో వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు తమ హాస్పిటల్ సందర్శించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పి ఏ సి చైర్మన్ రత్నాకర్ రెడ్డి బంధుమిత్రులు శ్రేయోభిలాషులు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన టీఎస్ టిపిసి మాజీ చైర్మన్ బిక్షపతి

**అందోల్ మేజర్ న్యూస్ :**

ఆందోల్ గ్రామానికి చెందిన 5వ వార్డు మాజీ కౌన్సిలర్ పుత్ర సంతోష్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న టీఎస్ టిపిసి మాజీ చైర్మన్ మఠం బిక్షపతి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆదివారం అందులో గ్రామంలో వారి స్వగృహానికి వెళ్లి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుడుం రాములు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఫైసల్, నాయకులు పెండ గోపాల్, మహేష్ యాదవ్,కప్పటి శ్రీనివాస్, మహేష్ యాదవ్, మున్నూర్ మల్లేష్,నాయికోటి అశోక్,,సయ్య సాయి,నజీర్,లు పాల్గొన్నారు.



## రెడ్డి కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన రెడ్డి జె ఏ సి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గెలుపొందిన రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లను ఆదివారం సంగారెడ్డిలో జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి లోని జీ== ఫంక్షన్ హాల్లో జిల్లాలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లను జిల్లా రెడ్డి జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖ.విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేసారు.. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అప్పన్నగారి రాంరెడ్డి, జిల్లా అధ్యక్షులు బాలకృష్ణరెడ్డి మరియు వినిలా రెడ్డి ఇతర రెడ్డి జేఏసీ నాయకులు సభ్యులు పాల్గొన్నారు...

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణపై ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం

**రాపాక విజయరాజు, దళిత జర్నలిస్ట్ ఫోరం (ఙజీఖీ) ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు**
**ఫీజుల నియంత్రణ దిశగా ప్రభుత్వం అడుగులు.. విద్యార్థుల తల్లిదండ్రులకు ఊరట**



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలోని 11 వేల ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడం శుభపరిణామం. ప్రతి రెండేళ్లకు ఒకసారి కేవలం 8 శాతం మాత్రమే ఫీజు పెంచేలా నిబంధనలు తీసుకురావడం, శాస్త్రీయంగా 'బేస్ ఫీజు'ను నిర్ణయించడం వల్ల సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులకు ఎంతో మేలు జరుగుతుంది. విద్యాశాఖ తీసుకున్న ఈ సాహసోపేతమైన నిర్ణయాన్ని డీజేఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాపాక విజయరాజు పూర్తిగా స్వాగతించారు. ఫీజుల నియంత్రణ కమిటీలో పారదర్శకత ఉండాలని, ఇది క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు కావాలని వారు కోరారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణ అమల్లోకి తీసుకురావాలన్న విద్యాశాఖ సంకల్పాన్ని మేము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం. దీనివల్ల విద్య వ్యాపారం కాకుండా, సామాన్యుడికి అందుబాటులో ఉండే అవకాశం ఉంటుందన్నారు.

### తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమారుని పరామర్శించిన...

## ఎర్రోళ్ల శ్రీనివాస్,ఆదర్శ్ రెడ్డి

**పటాన్ చెరు,సూర్య మేజర్ న్యూస్**

పటాన్ చెరు తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సోదరుడు మెట్టు కృష్ణ యాదవ్ ఇటీవల మరణించిన సందర్భంగా తెలంగాణ మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డితో కలిసి ఆదివారం మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌ను వారి నివాసంలో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల కృష్ణ యాదవ్ అంత్యక్రియలకు హాజరుకాలేకపోయానని తెలిపారు.కృష్ణ యాదవ్ అకాల మరణం చాలా బాధాకరమని పేర్కొన్నారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఈ కష్ట సమయంలో దేవుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.



# మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

## -- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## -- ఘనపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు,సూర్య మేజర్ న్యూస్**

మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని ఘనపూర్ లో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం, జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,కాశి రెడ్డి, రాజ్ కుమార్,ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు,

# నూతన వస్త్రాలంకరణ శుభకార్యంలో పాల్గొన్న నాయకులు మక్సుద్



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని నాగ్వర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ రాయిపల్లి జయశ్రీ పండరి కుమార్తెల సాయి కీర్తన అన్విక ల నూతన వస్త్రధారణ శుభకార్యం ఆదివారం నాడు పట్లోళ్ల ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది ఈయొక్క కార్యక్రమంలో మాటూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ మక్సూద్, వార్డు సభ్యులు కాజ మియా, ఇటికేపల్లి పండరి నాథ్ తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ అంకుశ ఇంద్రారెడ్డి తండ్రి సిరిపురం లక్ష్మారెడ్డి మృతి చెందడం పట్ల సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే, ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మరణం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఇంద్రారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ఇలాంటి క్లిష్ట సమయంలో పార్టీ ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విట్టల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వహీద్, సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ పాండు రంగారెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రాములు, సంగమేశ్వర్ గౌడ్, లక్ష్మీకాంత్, అజీమ్ తదితరులు ఉన్నారు.

# మల్లన్న జాతర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన మల్లన్న జాతరలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. హాజరైన సీనియర్ నాయకులు రమేష్, శ్రీశైలం, రాజ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు



# సింగీతం గ్రామ ఆడబిడ్డ పెళ్లి కి గ్రామ సర్పంచ్ కనుక - (2వ. ఆడపడుచు కనుక) -5116/

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని సింగీతం గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, సింగీతం ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా ఉంటామని చెప్పిన మాట ప్రకారం సర్పంచ్ శ్రావణి నిరంజన్ నిలబెట్టుకుంటున్నారు. ఇందులో భాగంగా, కక్కెరవాడ శివమ్మ బాలయ్య గారి కుమార్తె లక్ష్మి మోహన్ వివాహం ఈ నెల 22/2/26 నాడు జరిగింది. కానీ అందుబాటులో లేకపోవడంతో ఆదివారం నాడు వారి ఇంటి కి వెళ్లి రెండవ కానుకగా 5,116/- నగదును అందజేయడం జరిగింది గ్రామ ఆడబిడ్డలు ఆనందంగా ఉండాలని, వారి తల్లిదండ్రులకు వివాహ సమయంలో మా వంతు చిన్న సహాయం అందించాలని ఈ నిర్ణయం తీసుకున్నాము. అని తెలిపారు నూతన వధూవరులు సుఖసంతోషాలతో ఉండాలని వారికి ఆశీర్వదించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుస్నూర్ శ్రావణి నిరంజన్, లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పీజీ మహేష్,వార్డ్ సభ్యులు ప్రభాకర్,యాదమ్మ మొగులయ్య,ప్రశాంత్,వీందర్,నిరంజన్,యాదయ్య,నర్సిములు, నాగరాజ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రవెల్లిలో కేసీఆర్‌ను కలిసిన మామిళ్ళ రాజేందర్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ను ఆదివారం ఎర్రవెల్లి నివాసంలో టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ మాజీ అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన మామిళ్ళ రాజేందర్, కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. వివాహం విజయవంతంగా, శుభము జరగాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంకం మధును పరామర్శించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్

**దుబ్బాక మేజర్ న్యూస్....**



ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంకం మధు తల్లి సత్తమ్మ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి స్వర్గీయ సత్తమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించి వారి కుటుంబీకులకు సంతాపం తెలిపిన చైర్మన్ వెంకటయ్య. చైర్మన్ వెంకటయ్యతో పాటు దుబ్బాక మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సంగీత-రవీందర్ రాజమౌళి పంతులు భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి అచ్చుమాయి పల్లి సర్పంచ్ దేవరాజు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# చింతమడక అభివృద్ధి బేష్..

## -స్వంత గ్రామాన్ని కేసీఆర్ తీర్చిదిద్దిన తీరు బాగుంది.

## -చింతమడక గ్రామాన్ని సందర్శించిన హనుమకొండ జిల్లా వాసులు




**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వగ్రామం లో చేపట్టిన అభివృద్ధి పనులు బాగున్నాయని హనుమకొండ జిల్లా వేలేరు మండలం పిచర గ్రామస్తులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చింతమడక గ్రామాన్ని వారు సందర్శించారు. గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రోడ్లు, గ్రామ పంచాయితీ భవనం, రామాలయం లను గ్రామ సర్పంచ్ మోతుకు లత శంకర్ తో కలిసి పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. చింతమడక స్ఫూర్తితో తమ గ్రామాన్ని సైతం అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘము చైర్మెన్ కొండం జోగా రెడ్డి, మాజీ సర్పంచ్ గజ్జె శంకర్ రావు, మాజీ ఉప సర్పంచ్ అంబిర్ రవీందర్, ఆరే కుల పెద్ద అశోక్ రావు, క్షత్రియ కుల పెద్ద గాడిచర్లపల్లి నర్సింగరావు, అంబిర సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 20వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాసునుఘనంగా సన్మానించిన తంజిముల్ మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతిన్

**గజ్వేల్ మేజర్ న్యూస్**



ఈరోజు 20 వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ గారిని సన్మానం చేసిన తంజిముల్ మస్జిద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతీన్ 20 వార్డు కు సంబంధించిన మైనారిటీ నాయకులు మరియు ప్రజలు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ, 20 వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ప్రజా నాయకుడు అని, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న అత్తెల్లి శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఘన విజయం సాధించారని వారికి మంచి రాజకీయ భవిష్యత్తు ఉన్నదని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని, రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా వారికి చిరు సత్కారం చేసి అభినందనలు తెలియజేయడం జరిగిందని అన్నారు, అనంతరం కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, హిందూ ముస్లిం భాయి భాయి అని, భారతదేశం సర్వతో ముఖాభివృద్ధికి ప్రజలంతా సమిష్టిగా ఉండాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 20వ వార్డులో అందరం కలిసికట్టుగా ఉంటామని రాబోయే రోజుల్లో 20 వార్డు అభివృద్ధి కోసం అందరం కలిసి ఆదర్శవంత వార్డుగా చేయడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు అలాగే ముస్లిం సోదరీ సోదరీమణులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో 20 వార్డు మైనార్టీ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ జమీల్ గారు,20 వార్డు ప్రెసిడెంట్ మొహమ్మద్ జాఫరుద్దీన్ (సనా ఎగ్స్) మరియు ఇతర దీ=హా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# మాజీ ఎంపీపి దశదిన కర్మ లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



**దుబ్బాక మేజర్ న్యూస్...**
దుబ్బాక మాజీ ఎంపీపీ వైట్ల మణెమ్మ దశ దినకర్మ లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య సందర్భంగా స్వర్గీయ మాజీ ఎంపీపీ వైట్ల మణెమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.అనంతరం స్వర్గీయ మాజీ ఎంపీపీ వైట్ల మణెమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. చైర్మన్ వెంకటయ్య తో పాటు దుబ్బాక టి ఆర్ ఎస్ నాయకులు శ్రీరామ్ రవీందర్,రాజమౌళి పంతుల భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి అచ్చిమైపల్లి సర్పంచ్ దేవరాజు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామ సభ......



**మద్దూరు/మేజర్ న్యూస్....**
దూల్మిట్ట గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం ఉపాధి హామీ పథకం 17వ సామాజిక తనిఖీ గ్రామ సభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీ పథకం ఓ వరం లాంటిదని అన్నారు. గ్రామీణ నిరుద్యోగితను రూపుమాపేందుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చింది అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి దొరకడమే కాకుండా గ్రామాలలో మౌలిక సదుపాయాలు సమ కోరుతున్నట్టు తెలిపారు. గ్రామ సభలో 59 పనులకు సంబంధించిన వివరాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, టి ఏ వెంకటమ్మ, డి ఆర్ పి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరాజు పెద్దమ్మ కళ్యాణ మహోత్సవానికి హాజరై మొక్కులు చెల్లించుకున్న.రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్



**దుబ్బాక మేజర్ న్యూస్...**
దుబ్బాక మండల పరిధిలోని గంబీర్ పూర్ గ్రామములో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దిరాజు పెద్దమ్మ కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య ని అతిథులుగా ఆహ్వానించగా చైర్మన్ ఆదివారం రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం అంబేద్కర్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్యను ముదిరాజ్ సంఘ కులస్తులు.అంబేద్కర్ సంఘ సభ్యులు శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. చైర్మన్ వెంకటయ్య తో పాటు సర్పంచ్ బాణాల శ్రీనివాస్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భాస్కర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మైసయ్య లింగం మాజీ ఉపసర్పంచ్ బాలయ్య పర్శరాములు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలికుటుంబీకులను పరామర్శించిన.. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్

**దుబ్బాక మేజర్ న్యూస్...**
దుబ్బాక మండల పరిధిలోని గంభీర్ పూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన గంభీర్ పూర్ గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీరుటి నర్సింలు బార్య బుజ్జమ్మ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి ఆవిడ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలనీ భగవంతున్ని ప్రార్థించారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యా తో పాటు సర్పంచ్ బాణాల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ భాస్కర్ సిద్ధిరములు తదితరులు ఉన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ఫేర్......

**విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి**
**విజ్ఞాన భారతి స్కూల్‌లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం**
**విద్యార్థుల నైపుణ్యాన్ని అభినందించిన.....**
**పాఠశాల కరస్పాండెంట్...... సత్తు. సుజాత**






**మిరుదొడ్డి, మేజర్ న్యూస్.....**
జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా శనివారం రోజున మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియశీ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫేర్ ఎంతగానో ఆకట్టుకుంది. పాఠశాల కరస్పాండెంట్ సత్తు. సుజాత సైన్స్ ఫేర్ ను ప్రారంభించి విద్యార్థులు ప్రదర్శించిన అన్ని ప్రాజెక్టులను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని అన్నారు, విజ్ఞానం మన దైనందిన జీవితంలో ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రశంసించారు. కొత్త విషయాలను తెలుసుకోవడంలో ఆసక్తి చూపాలని సూచించారు. సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, సంపత్, తిరుమల రాణి, మంగ, స్వప్న, వాణి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న రిటైర్డ్ ఎస్సై గృహంలో పరామర్శించి, ధైర్యాన్ని చెప్పిన గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్



**గజ్వేల్ మేజర్ న్యూస్,**
ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ ఎస్సై ఇస్మాయిల్ 37 ఏళ్ళు కానిస్టేబుల్ నుంచి మొదలుకొని ఎస్ఐ దాకా విధులు నిర్వహించారన్నారు 37 ఏళ్ల పాటు శాంతిభద్రతలను పరిరక్షిస్తూ తన సర్వీస్ ను ప్రజలకు అందించారన్నారు .రిటైర్మెంట్ తర్వాత తనకు రావలసిన బకాయిలను రాకపోగా, అనారోగ్య కారణాలతో, ఆర్థిక ఇబ్బందులతో ఎస్సై ఇస్మాయిల్ గ్రాట్యూటీ, పెన్షన్, పెండింగ్ బకాయిలు రాక పెండింగ్లో ఉండటం వలన సతమతమవుతున్నారని తన కుటుంబాన్ని పోషించుకోలేకపోతున్నానని వంటేరు ప్రతాపరెడ్డి గారి ముందు రిటైర్డ్ ఎస్సై ఇస్మాయిల్ కన్నీళ్లు పెట్టుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం అత్యంత నిబద్ధత కలిగిన రిటైర్డ్ ఎస్ఐ ఇస్మాయిల్ గారికి రావలసిన గ్రాట్యూలు, పెండింగ్ బకాయిలు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, అనారోగ్యంతో బాధపడుతున్న ఇస్మాయిల్ కుటుంబాన్ని ఆదుకోవాలని, ఇస్మాయిల్ గారికి ప్రభుత్వం నుండి రావలసిన అన్ని బకాయిలను వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మానవతా దృక్పథంతో కోరుకున్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇలా ఎంతోమంది రిటైర్డ్ నిబద్ధత కలిగిన ఉద్యోగులు అనారోగ్య కారణాలతో, వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేక మంచం బారిన పడుతున్నారని, తమ కుటుంబాలను పోషించుకోకుండా ఆర్థిక కారణాలతో సతమతమవుతున్నారని తెలిపారు వెంటనే ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల యందు ఆలోచించి వారు చేసిన సేవలను గుర్తుచేసుకొని వారికి గౌరవాన్ని ఇస్తూ వారికి రావలసిన పారితోషికాలను వెంటనే మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు,రిటైర్డ్ ఎస్ఐ ఇస్మాయిల్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని వారికి హామీని ఇచ్చారు వారి వెంట పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్ మామిడి శ్రీధర్, గోలి సంతోష్,మాజీ కౌన్సిలర్ రహీం, యూత్ అధ్యక్షుడు స్వామి చారి తదితరులున్నారు

# మల్కాపూర్ గ్రామంలో 390వ స్వచ్ఛభారత్

## సర్పంచ్ ఆంజనేయులు గౌడ్



తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 389 వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఎనిమిదవ వార్డులోని న్యూ హేమునాపూర్ తండాలో చేపట్టారు,.బీటీ రోడ్డు కిరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి వాహనదారులకు ఇబ్బందిగా మారి పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ముళ్ల పొదలను తొలగించడంతోపాటు, చెత్తాచెదారాన్ని చీపుర్లతో ఊడ్చి శుభ్రపరిచారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు జిన్న కృష్ణ, మన్నె తిరుపతి, సరిత పరమేష్ గౌడ్,మేకిన్ యువత,పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య......

**మద్దూర్/మేజర్ న్యూస్.....**
చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బెక్కల్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. మద్దూర్ ఎస్సై ఎండి ఆసిఫ్ తెలిపిన వివరాల ప్రకారం బెక్కల్ గ్రామానికి చెందిన నలగొప్పుల నరసింహులు (58) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం 2:40 గంటలకు నిద్ర లేచి బహిర్భూమికి వెళ్తున్నానని ఇంట్లో వాళ్లకి చెప్పి వెళ్లి చాలాసేపటి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో తన చిన్న కుమారుడు హేమంత్ ఉదయం 5:30 గంటలకు వెతుక్కుంటూ వెళ్లగా బెక్కల్ తోర్నాల గ్రామాల మధ్య మట్టి రోడ్డు ప్రక్కన రావుల పూర్ణచందర్ అనే రైతు వ్యవసాయ భూమిలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. గతంలో నాలుగు సంవత్సరాల క్రితం కూడా మృతుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా మూడు నెలలు ఐసీయూ లో చికిత్స పొందినట్లు తెలిపారు. చికిత్స కోసం చేసిన అప్పుల గురించి మనస్థాపానికి గురై ఉరివేసుకొని చనిపోయినట్లు మృతుడి పెద్దకొడుకు జశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మద్దూర్ ఎస్సై ఆసిఫ్ తెలిపారు.

# సొంత నిధులతో 11 ఎల్ఈడి బల్బులు ఏర్పాటు

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**
మెదక్ జిల్లాకొల్చారం మండల కేంద్రం గ్రామంలోని 12వ వార్డు నెంబర్ గడ్డం యాదగిరి తన సొంత నిధులతో 11 ఎల్ఈడి బల్బులను 12వ వార్డులో వీధిలైట్లు ఏర్పాటు చేశానని వార్డు మెంబర్ గడ్డం యాదగిరి తెలిపారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని డ్రైనేజీ నీటి సమస్య దోమల బెడద లేకుండా స్ప్రే చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాంబోజిపల్లి సంతలో ఐదు తులాల బంగారు నగల చోరీ

## - రూ.8లక్షల విలువ గల నగలు అపహరణ

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**
మాంబోజీ పల్లి సంతలో 5తులాల బంగారు ఆభరణాలు చోరి అయిన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన కొల్చారంకు చెందిన చింతలగారి శ్రావణి ప్రవీణ్ భార్య భర్తలు మెదక్ వెళ్లి తిరిగి ప్రయాణం లో సంతలో కూరగాయలు తీసుకోవడానికి వెళ్ళారు. తమ వద్ద ఉన్న హాండ్ బ్యాగులో ఉన్న రూ. 8లక్షల విలువ గల 5తులాల బంగారు నగలు నెక్లెస్ 2.5, నల్లపూసలు 2తులలు,మాటిలు,చెవి కమ్మలు అర తులం చోరి జరిగాయి . బాధితులు కొద్దిసేపటి కి హ్యాండ్ బ్యాగ్ చూడగా కనిపించకుండా పోవడంతో కంగుతిన్న బాధితులు మెదక్ లో రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై లింగం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తూప్రాన్ 12వ వార్డులో రెండు కోట్లతో అభివృద్ధి పనులు శ్రీకారం చేస్తాం

## కౌన్సిలర్ రాముని గాని స్వప్న నాగరాజు గౌడ్

**తూప్రాన్**
తూప్రాన్ మున్సిపాలిటీలో పార్టీలకు అతీతంగా 12వ వార్డులో ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తానని కౌన్సిలర్ రాముని గారి స్వప్న నాగరాజు గౌడ్ పేర్కొన్నారు..ఆదివారం పద్మశాలి సంఘం నాయకులు తాటి వెంకటేశం గౌడ సంఘం నాయకులు గుర్రం వేణు గౌడ్ , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంటాయపాలెం వేణుగోపాల్, తలసాని యువసేన అధ్యక్షులు చాడ కోటేశ్వరరావు కౌన్సిలర్ దంపతులను ఘనంగా సన్మానించారు.. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ త్వరలోనే మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గారి ఆధ్వర్యంలో రెండు కోట్ల నిధులతో వార్డులో కావలసిన పనులను పూర్తి చేస్తామని పార్టీలకతీతంగా ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు..కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తమను గెలిపించాలని వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందిస్తానని స్వప్న పేర్కొన్నారు

# ప్రభుత్వ భూమిలో చెట్ల నరికివేత

## ఒక మండల భూమిని మరో మండలముగా చూపించి చెట్లు నరికివేత
## పరిశీలించకుండానే అటవీ శాఖ అధికారుల అనుమతులు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలానికి చెందిన కుతుబ్షాయి ఎట ప్రభుత్వ అసైన్డ్ భూమి సర్వే నం.16లోని సుమారు రెండు ఎకరాల 10 గుంటలు కీర్తిశేషులు డాక్టర్ కృష్ణ సభ్యుల ఆధీనంలో ఉంది ఈ భూమిలో మామిడి తోట, టేకు చెట్లతో ఉన్న భూమి వివాదాస్పదంగా మారింది. ఈ భూమిపై ఇప్పటికే కోర్టు పరిధిలో కేసు కొనసాగుతుండగా, వెనుకవైపు సంగారెడ్డి మండలంలోని కొత్లాపూర్ శివారు సరిహద్దు ఉండటంతో భూమి సరిహద్దులపై అయోమయం నెలకొంది.ఇదిలా ఉండగా, సంగారెడ్డి మండల కొత్లాపూర్ శివారులోని భూమిని ఇండస్ట్రియల్ పర్పస్ కోసం టీజీఐఐసీ ద్వారా ప్రభుత్వం కేటాయించగా, రహదారి కోసం అసైన్డ్ భూమిలోని మామిడి, టేకు చెట్లను నరికివేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో అసైన్డ్ భూమి క్రయవిక్రయాలపై అప్పటి తహసిల్దార్ నోటీసులు జారీ చేసి భూమిని ప్రభుత్వ స్వాధీనం చేసుకొని ఖరేజ్ ఖాతాగా నమోదు చేసినట్లు సమాచారం.అయితే చెట్ల నరికివేతకు అనుమతులు కొత్లాపూర్ శివారు భూమి పేరుతో తీసుకున్నారని, వాస్తవానికి అవి కొండాపూర్ మండల భూమిలోనివని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక మండలానికి చెందిన భూమిని మరో మండలంగా చూపించి అనుమతులు ఎలా మంజూరు చేశారన్నదిపై అధికారుల నిర్లక్ష్యం బయటపడుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ అసైన్డ్ భూములను పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడిమమత రాజులను సన్మానించిన పోల శ్రీనివాస్ మిత్ర బృందం



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (జూరా అంతము – మన పంతము )ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మరియు ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు నుండి గెలిచినటువంటి వారి సతీమణి శ్రీమతి.పులిమామిడి మమతను కలిసి వారిని శాలువాతో సన్మానించి, హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి సందర్భంగా పోల శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజులలో మీరు ఉన్నత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానని రాజుకి తెలియపరచారు. మీరు చేసిన సేవలను సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ మర్చిపోలేరని అన్నారు. అదేవిధంగా సదాశివపేట పట్టణంలో ఉండేటువంటి టీచర్స్ కి మీటింగ్స్ ఏర్పాటు చేసుకొనుటకుగాను ఎటువంటి భవనం లేదని వారికి తెలియపరిచారు. అందుకోసం సదాశివపేట పట్టణంలో ఉండేటువంటి ఉపాధ్యాయుల కొరకు టీచర్స్ భవనం కట్టుకునేందుకుగాను గవర్నమెంట్ పక్కన ఒక స్థలాన్ని ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని పోల శ్రీనివాస్ పులిమామిడి రాజుకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి విషయానికి పులి మామిడిరాజు స్పందించి అవకాశం ఉంటే ఖచ్చితంగా ప్రభుత్వంతో మాట్లాడి స్థలాన్ని ఇప్పించడానికి కృషి చేస్తానని వారికి తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వారి మిత్రులు విజయ్ కుమార్, సోమ శంకర్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

**గజ్వేల్ మేజర్ న్యూస్**



సుప్రీం కోర్ట్ , హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయండి2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలని కోరుతూ మార్చి 7న ఇందిరాపార్క్ దగ్గర నిర్వహిస్తున్నటువంటి మహా విజ్ఞాపన సభకు డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని 2003 డీఎస్సీ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు కుకునూరి శేఖర్ కోరారు ఈరోజు మర్కూక్ మండలం కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1 జనవరి 2004 నుండి తమ పరిధిలో ఉన్న ఉద్యోగులందరికీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని అమలు చేస్తుందని కానీ గత 4 సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం తన పరిధిలోని ఉద్యోగులందరికీ జనవరి1 2004 ముందు నోటిఫికేషన్ వచ్చి నియామకం ఆలస్యమైన ఉద్యోగులందరికీ 57/4 57/5 ఉత్తర్వుల ఆధారంగా తమ పరిధిలోని ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేస్తుందని అదే విధానాన్ని రాష్ట్ర ఉద్యోగులందరికీ కూడా వర్తింప చేయొచ్చని తెలియజేసింది. దేశం లో ఇప్పటికే 16 రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన 57 +4 అమలు చేశాయి కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడంతో గత సంవత్సరం జూలై 29 న రాష్ట్ర హైకోర్టు2004 సెప్టెంబర్ 1కంటే ముందు నోటిఫికేషన్ వచ్చి ఆ తర్వాత నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు అదేవిధంగా రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఇట్టి ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని దీనికి నిరసనగా మార్చి 7న ఇందిరాపార్క్ ఆవరణలో లి మహా విజ్ఞాపన సభ ను నిర్వహిస్తున్నామని దీనికి జిల్లాలోని గజ్వేల్ డివిజన్ లోని 2003 డీఎస్సీ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహా విజ్ఞాపన సభ ను విజయవంతం చేయాలని కోరారు

## సి ఎస్ ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరుకు ఘన సన్మానం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేటలోని సీఎస్ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు, కౌన్సిలర్లు అరుణ్ కుమార్, నర్సింలుకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రేణుక చిరు మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన సమస్యలను తప్పకుండ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ గిరి ప్రసాద్, సుధాకర్, ప్రభు, నాగయ్య, శేఖర్, రాజు, సుందర్, ఏసు,రాజు, సామిల్, శంకరయ్య, సత్యం, రాజు, కుమార్, కృష్ణ, శీను, సురేష్, రాజు, స్త్రీల మైత్రి సభ్యులు, సిఎస్ఐ చర్చ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి ఆశీర్వాదంతో సుభిక్షంగా ఉండాలి..

**-సర్పంచ్ ముక్కిస కవిత**

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**





పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని సర్పంచ్ ముక్కిస కవిత ఆకాంక్షించారు.మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ దేవతకు బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువతులు,మహిళలు డప్పు చప్పుళ్లు,శివసత్తుల పూనకాల నడుమ నెత్తిన బోనాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పోచమ్మ ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి జ్యుడీషియల్ రిమాండ్....

**మద్దూర్/మేజర్ న్యూస్...**

భూ తగాదాల విషయంలో అన్నపై కత్తితో దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు మద్దూర్ ఎస్సై మహమ్మద్ ఆసిఫ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం సాయంత్రం మద్దూరు మండల కేంద్రంలోని రాజస్థాన్ హోటల్ వద్ద కంటారెడ్డి మధుసూదన్ రెడ్డి పలువురు గ్రామస్తులతో కలిసి మాట్లాడుతున్న క్రమంలో సొంత తమ్ముడైన కంటారెడ్డి తిరుపతిరెడ్డి భూతగాదాలను మనసులో పెట్టుకొని మధుసూదన్ రెడ్డి వద్దకు వచ్చి జేబులో నుంచి కత్తి తీసి అతని గొంతును కోశాడు. దీంతో చేతులు అడ్డుపెట్టగా చేతులకు సైతం గాయాలయ్యాయి. బాధితుడు మధుసూదన్ రెడ్డి భార్య అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆసిఫ్ తెలిపారు. దర్యాప్తులో భాగంగా ఉదయం తిరుపతిరెడ్డిని అరెస్టు చేసి చేర్యాల కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి అతనికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు తెలిపారు. దీంతో తిరుపతి రెడ్డిని సిద్దిపేట జైలుకు తరలించినట్లు ఎస్సై వివరించారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, కానిస్టేబుల్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.



## 2వ వార్డు కౌన్సిలర్ దంపతులను సన్మానించిన సంజయ్ గుప్తా

**గజ్వేల్ మేజర్ న్యూస్**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2 వ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్ దంపతుల ను లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా దంపతుల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు అనంతరం లయన్ సంజయ్ గుప్తా మాట్లాడుతూ సమాజ సేవలో రాణిస్తూ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రజా సేవ కోసం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2 వ వార్డ్ కౌన్సిలర్ గా ఘన విజయం సాధించిన గోలి మమత సంతోష్ అభినందనీయులు అని వారికి మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని, రాబోయే రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటూ వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది అని అన్నారు



# తూప్రాన్ 12వ వార్డులో రెండు కోట్లతో అభివృద్ధి పనులు శ్రీకారం చేస్తాం

## కౌన్సిలర్ రాముని గాని స్వప్న నాగరాజు గౌడ్

తూప్రాన్ మేజర్ న్యూస్



తూప్రాన్ మున్సిపాలిటీలో పార్టీలకు అతీతంగా 12వ వార్డులో ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తానని కౌన్సిలర్ రాముని గారి స్వప్న నాగరాజు గౌడ్ పేర్కొన్నారు.. ఆదివారం పద్మశాలి సంఘం నాయకులు తాటి వెంకటేశం గౌడ సంఘం నాయకులు గుర్రం వేణు గౌడ్ , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంటా యపాలెం వేణుగోపాల్, తలసాని యువసేన అధ్యక్షులు చాడ కోటేశ్వరరావు కౌన్సిలర్ దంపతులను ఘనంగా సన్మానించారు.. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ త్వరలోనే మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గారి ఆధ్వర్యంలో రెండు కోట్ల నిధులతో వార్డులో కావలసిన పనులను పూర్తి చేస్తామని పార్టీలకతీతంగా ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు..కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తమను గెలిపించాలని వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందిస్తానని స్వప్న పేర్కొన్నారు

# రాగి సందీప్ కు ఎల్ఓసి అందజేత

రామాయంపేట మేజర్ న్యూస్



మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు గారి సహకారంతో రామాయంపేట మండలం రాయలపూర్ గ్రామానికి చెందిన రాగి సందీప్ కి 60 వేల రూపాయల ఎల్ఓసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు పట్టణ అధ్యక్షులు చింతల స్వామి , సంతోష్, మధునాల స్వామిగౌడ్ ,సత్యం, యాదగిరి, రాము, యాదగిరి మరియు రాజు, మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పడాలపల్లి లో నూతన కమిటీ ఎన్నిక

తూప్రాన్ మేజర్ న్యూస్



తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు పడాలపల్లి గ్రామంలో ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతన సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని యాదవ కుల పెద్దలు, యువకుల సమక్షంలో సమావేశం ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం అధ్యక్షుడిగా గండిచిలక మల్లేష్ యాదవ్‌ను, యాదవ కుల పెద్ద గొల్లగా లంబ మల్లేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గ్రామ యాదవ సంఘం పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియ శాంతియుత వాతావరణంలో సాగింది. యాదవ కుల పెద్దలు, కొత్తగా ఎన్నుకోబడిన నాయకత్వం సంఘ అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామంలో ఐక్యతను మరింత బలోపేతం చేయాలని సూచించారు. యాదవ సమాజ సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, సామాజిక కార్యక్రమాల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గండిచిలక మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, యాదవ సంఘం అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తానని హామీ ఇచ్చారు. పెద్ద గొల్లగా ఎన్నికైన లంబ మల్లేష్ యాదవ్ కూడా సమాజ ఐక్యతే తమ బలం అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యాదవ కుల పెద్దలు, యువ నాయకులు,

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామాయంపేట మేజర్ న్యూస్

రామయంపేట మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో లస్కరి వెంకటేష్ అనారోగ్య కారణంగా అకాల మరణం చందనం జరిగింది. మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు గారి సూచనల మేరకు రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజ్ ఆ కుటుంబాన్ని కి 5000/ రూపాయలుఆర్థిక సాయం అందించి 50 కిలోల బియ్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజ్ గారితో పాటు గాయంతి కుమార్ ,పల్లె రాజు , బత్తుల రవి మరియు యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి..)

సాయిబాబా ఆలయం తెల్లాపూర్ కు వెళ్లే మార్గంలో ఉన్న ప్రస్తుత రైల్వే అండర్ బిడ్జి (ఆర్.యు.బి) ట్రాఫిక్ అవసరాలను తీర్చలేకపోవడంతో, రైల్వే అధికారులతో చర్చించి కొత్త ఆర్.యు.బిను అధికారికంగా మంజూరు చేయించామని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఈ కొత్త ఆర్.యు.బి నిర్మాణానికి అవసరమైన రోడ్డు విస్తరణ కోసం ఆదివారం స్థానికులతో ఎంపీ రఘునందన్ రావు మాట్లాడి వారిని ఒప్పించారు. అదేవిధంగా తెల్లాపూర్ ఎంఐజి నుండి ఆర్ఆర్ 7 ప్రాంతానికి ఎలాంటి రోడ్డు కనెక్టివిటీ లేనందున ఒక కొత్త రైల్వే ఫుట్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని, అలాగే ప్రస్తుతం తెల్లాపూర్ వరకు ఆగుతున్న రైళ్లను ఈదులనాగులపల్లి వరకు విస్తరించే అంశంపై దక్షిణ మధ్య రైల్వే జీఎంతో అధికారిక సమావేశం ఏర్పాటు చేసి చర్చించనున్నట్లు వెల్లడించారు. అలాగే పటాన్‌చెరు ఇక్రిశాట్ వద్ద ఉన్న ఎన్ హెచ్ 65 నుండి ప్రారంభమై ఆర్ఆర్ 7 వరకు, ఈఎస్ఐ హాస్పిటల్ ముందు నుంచి అన్నమయ్య కాలనీ పక్కనుండి తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వరకు కొత్త రోడ్డు నిర్మాణంపై జిహెచ్ఎంసి, బీహెచ్ఈఎల్ అధికారులతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. త్వరలోనే ఆ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయడానికి కృషి చేస్తామని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో దిశా కమిటీ సభ్యులు కాసాల సుధాకర్, బీజేపీ సీనియర్ నాయకులు మల్లెపల్లి రాజేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంషాబాద్ రాజు, బాలాజీ, లచ్చి రామ్ నాయక్, ఎంఐజి సొసైటీ అధ్యక్షులు అజీమ్, కంజర్ల కృష్ణమూర్తి చారి, స్థానికులు పాల్గొన్నారు.



